# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!


WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 238 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | గురువారం 20 నవంబర్ 2025


- మృతుల్లో అగ్రనేత దేవ్‌జీ!
- నిన్నటి ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మా మృతి చెందినట్లు డీజీ వెల్లడి
- వివిధ జిల్లాల్లో 50 మంది మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీలోకి మావోయిస్టుల చొరబాట్లు పెరిగాయన్న పోలీసులు

# ఏవోబీలో తుపాకుల మోత





**మారేడుమిల్లి అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్..**
**ఏడుగురు మావోయిస్టుల మృతి.. నిన్న హిడ్మా.. నేడు దేవ్‌జీ**

ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా ధృవీకరించారు. ఈ ఏడుగురిలో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు. బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో చనిపోయిన వారంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని సమాచారం. మృతులను మావోయిస్టులు జోగారావు అలియాస్ టెక్ శంకర్, సీత అలియాస్ జ్యోతి, సురేశ్, గణేశ్, వాసు, అనిత, షమ్మిగా పోలీసులు గుర్తించారు.

## దైవ స్వరూపుడు సత్యసాయి బాబా



- 102 సత్యసాయి విద్యాలయాలు.. విలువలతో కూడిన విద్య
- శ్రీ సత్యసాయి బాబా సేవలు ఆదర్శనీయం
- బాబా శత జయంత్యుత్సవాల్లో సీఎం చంద్రబాబు

**పుట్టపర్తి**

దైవ స్వరూపుడు సత్యసాయి బాబా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పుట్టపర్తిలో నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల్లో ఆయన బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. విలువలతో - మిగతా3లో




## నాకంటే ముందే బిహార్ గాలి తమిళనాడులో

- మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు
- రైతులు తమ చేతికండువాను గాల్లోకి ఊపారు
- నేను రావడానికి ముందే బిహార్ గాలి ఇక్కడకు వచ్చింది
- దేశ ఆర్థిక వ్యవస్థలో కోయంబత్తూరు జౌళిపరిశ్రమ కీలకంగా ఉంది
- ఈ ప్రాంతానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్నారు.
- నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది
- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ భావోద్వేగం

## సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం

- ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాలతో ముందుకు వెళ్లాలి
- శ్రీసత్యసాయి జ్ఞాపకార్థం రూ.100 విలువైన స్మారక నాణేన్ని విడుదల
- శ్రీ సత్యసాయి బాబా 100వ జయంత్యుత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ






**పుట్టపర్తి**

సత్యసాయి బాబా ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దామని, ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాలతో ముందుకు వెళ్లాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జయంత్యుత్సవాల సందర్భంగా ఆయన బుధవారం పుట్టపర్తి వచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని వెంట సీఎం చంద్రబాబు హాజరయ్యారు. వీరితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ సహా పయ్యావుల, ఎస్.సవిత, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేశారు. సత్యసాయి స్మారక తపాలా బిళ్లల్ని ప్రధాని, సీఎం ఆవిష్కరించారు. మొదట శ్రీ సత్యసాయి బాబా - మిగతా3లో



## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత...

- బంగ్లాదేశ్ కీలక నిర్ణయం
- షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు

## పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం



- ఏపీకి పెట్టుబడుల వెల్లువెత్తిస్తున్న 42 ఏళ్ల స్టాన్ ఫోర్డ్ పట్టభద్రుడు అంటూ రాయిటర్స్ కథనం...
- నారా లోకేశ్ స్పందన
- ఏపీ వృద్ధి ప్రస్థానంపై రాయిటర్స్ కథనం
- కథనంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్
- 16 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడి
- పారదర్శక పాలన, సంస్కరణలే ఇందుకు కారణం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న అభివృద్ధి ప్రస్థానంపై, ముఖ్యంగా తన గురించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ 'రాయిటర్స్' ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం పట్ల రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేవలం 16 నెలల వ్యవధిలోనే రాష్ట్రానికి 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) భారీ పెట్టుబడులను ఆకర్షించడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన అన్నారు. వ్యాపార నిర్వహణలో వేగం, పారదర్శకత, సాహసోపేతమైన సంస్కరణల ఎజెండాపై తమ ప్రభుత్వం స్థిరంగా దృష్టి సారించడం వల్లే ఇది సాధ్యమైందని లోకేశ్ వివరించారు. ఈ విజయాల ఫలితంగా సుపరిపాలన, ఆర్థిక పునరుజ్జీవంలో - మిగతా3లో



## వీడిన ఉత్కంఠ..


- బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు
- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

## నేను రైతు బిడ్డను.. రైతుల కష్టాలు తెలుసు

- రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా ఆదుకుంటా
- పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,135 కోట్లు జమ
- పెండ్లిమర్రిలో బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

**పెండ్లిమర్రి**

నేను రైతు బిడ్డను.. రైతుల కష్టాలు తెలిసినవాడిని.. వారికి ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటానని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో బుధవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి సీఎం హాజరై రెండో విడతగా ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున 46,85,838 రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అర్హులైన రైతులకు రూ.20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ - మిగతా3లో



# ఏవోబీలో తుపాకుల మోత

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరోసారి తుపాకుల మోత మోగింది. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ తెల్లవారుజామున భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ కూడా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా విజయవాడలో ధ్రువీకరించారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని, వారిని ఏరివేసేందుకు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా మద్వితో పాటు మరో ఐదుగురిని మట్టుబెట్టినట్లు డీజీ వివరించారు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే మరణించారని, ఆయన్ను పట్టుకుని చంపారనే ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు.

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు డీజీ తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో మొత్తం 50 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. వీరిలో ముగ్గురు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, 23 మంది ప్లాటూన్ సభ్యులు ఉన్నారు. అరెస్టయిన వారి నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో దాడులు పెరగడంతో మావోయిస్టులు ఏపీలోకి ప్రవేశిస్తున్నారని, ఈ క్రమంలోనే పట్టుబడుతున్నారని ఆయన తెలిపారు. నిన్న పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను ఇవాళ విజయవాడలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మహేశ్ చంద్ర లడ్డా మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. నిఘా వర్గాల సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ చేపట్టి.. మావోయిస్టుల కదలికలను గమనించారు. నవంబర్ 17న ఒక ఆపరేషన్ ప్రారంభించాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మాతో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు.

ఇక ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశామన్నారు. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజినల్ కమిటీ మెంబర్లు ఐదుగురు, ఏరియా కమిటీ మెంబర్స్ 19 మంది ఉన్నట్లు తెలిపారు. పట్టుబడ్డ మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

# నాకంటే ముందే బిహార్ గాలి తమిళనాడులో

తనకంటే ముందే బిహార్ గాలి తమిళనాడుకు వచ్చిందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. తనను పలకరించేందుకు రైతులు తమ చేతి కండువాను ఊపడంతో ఆ భావన కలిగిందని పేర్కొన్నారు. బుధవారం తమిళనాడుకు వెళ్లిన ఆయన కోయంబత్తూరులో నిర్వహించిన సభలో మాట్లాడారు. "నేను వేదికపైకి రాగానే.. రైతులు తమ చేతికండువాను గాల్లోకి ఊపారు. నేను రావడానికి ముందే బిహార్ గాలి ఇక్కడకు వచ్చిందని ఆ దృశ్యం చూడగానే అనిపించింది" అని రైతులు, జౌళిరంగ కార్మికులను ఉద్దేశించి మోదీ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కోయంబత్తూరు జౌళిపరిశ్రమ కీలకంగా ఉందని వెల్లడించారు. ఈ ప్రాంతానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్నారని గుర్తుచేశారు. వ్యవసాయం తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందన్నారు. సేంద్రీయ వ్యవసాయంలో భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే దిశగా పయనిస్తోందని వెల్లడించారు. "ఇక్కడ నేను ఒక ఎగ్జిబిషన్ చూశాను. అందులో చాలామంది రైతులతో మాట్లాడే అవకాశం లభించింది. మెకానికల్ ఇంజినీరింగ్, పీహెచ్‌డీ చదువుకొన్న వారు కూడా వ్యవసాయం చేస్తున్నారు. నాసాలో ఉద్యోగం వీడి వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకున్నవారిని చూశాను. అలాగే వారు యువతకు నైపుణ్యాలు నేర్పుతున్నారు. నేను ఇక్కడకు రాకపోయి ఉంటే.. ఇవన్నీ మిస్‌అయ్యే వాడిని. ఈ విషయాన్ని నేను బహిరంగంగా అంగీకరిస్తున్నాను. ఈ సందర్భంగా వారి ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నాను. రానున్న రోజుల్లో దేశ వ్యవసాయరంగంలో అనేక మార్పులు



రానున్నాయి. అవి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనున్నాయి" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఈ నెల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే 243 అసెంబ్లీ స్థానాలకుగానూ.. 202 సీట్లతో కూటమి ప్రభంజనం సృష్టించింది. ఇక తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిని ఉద్దేశించే ప్రధాని మోదీ ఆ వ్యాఖ్యలు చేశారు.

### పీఎం కిసాన్ నిధులు విడుదల

తాను చిన్నతనంలోనే తమిళ భాష నేర్చుకుని ఉండాల్సింది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో బుధవారం జరిగిన దక్షిణ భారత సేంద్రియ రైతుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఓ రైతు నాయకుడి తమిళ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, కానీ అది పూర్తిగా అర్థం కాకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.

సదస్సులో రైతు నాయకుడు పీఆర్ పాండియన్ తమిళంలో ప్రసంగించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, "పాండియన్ ప్రసంగం తమిళంలో ఉండటం వల్ల అద్భుతంగా ఉంది. కానీ, అది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ఇది చూశాక, చిన్నప్పుడే నేను తమిళం నేర్చుకుని ఉంటే బాగుండేదనిపించింది" అని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలకు సభకు హాజరైన రైతుల నుంచి పెద్దయెత్తున చప్పట్లు లభించాయి. పాండియన్ ప్రసంగాన్ని తనకు హిందీ లేదా ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని గవర్నర్ ఆర్.ఎన్. రవిని కోరినట్లు తెలిపారు. ఇదే వేదికపై నుంచి ప్రధాని మోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' తాజా విడత నిధులను విడుదల చేశారు. "ఈ రోజు, దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.18,000 కోట్లు జమ చేశాం. ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందించాం" అని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన కోయంబత్తూరు, ఇప్పుడు ప్రకృతి వ్యవసాయంలో నాయకత్వ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధాని ప్రశంసించారు. అనంతరం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10,000 కోట్ల ప్రయోజనం చేకూరిందని, పశుపోషకులు, మత్స్యకారులు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు ఉంటాయి.

# వీడిన ఉత్కంఠ..

**పాట్నా:** ఇటీవల బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలో నూతన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎవరు? అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతూ వస్తోంది. ఈ క్రమంలో బిహార్ సీఎం అభ్యర్థి ఉత్కంఠ వీడింది. రేపు బిహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధిపతి నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రులుగా బిజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ప్రమాణ స్వీకారం చేయనున్నారంటూ జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.



పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది.

అయితే, బిహార్ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమై.. ఎన్‌డీఏ కూటమి నేతలు ఆధిక్యంలో ఉండగా రాష్ట్రానికి తదుపరి సీఎం ఎవరు? అనే ప్రశ్న తలెత్తింది ఆ సమయంలో రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నితీష్ కుమారేనంటూ జేడీయూ ట్వీట్ చేసింది. కొద్ది సేపటికి ఆ ట్వీట్‌ను డిలీట్ చేసింది. దీంతో మహారాష్ట్ర తరహా పాలిటిక్స్‌ను కమలం పెద్దలు బిహార్‌లో అప్లయి చేస్తున్నారనే ఊహాగానాలు కొనసాగుతూ వచ్చాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్డీఏ కూటమి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూటమి నేతలు బిహార్ సీఎంగా నితీష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. నితీష్ కుమార్ తదపరి సీఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయడం లాంఛనమైంది. రేపే నితీష్ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ప్రభుత్వం అంగరంగవైభవం ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు వెలుగులోకి వచ్చిన జాతీయ మీడియా కథనాలు హైలెట్ చేశాయి. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది.

# శబరిమల బస్సులు: కేరళ వర్సెస్ తమిళనాడు

**చెన్నై:** శబరిమలకు నడిచే ప్రైవేటు బస్సుల విషయంలో తమిళనాడు వర్సెస్ కేరళ అన్నట్లుగా పరిస్థితులు మొదలయ్యాయి. దీంతో 10 రోజుల పాటు కేరళకు బస్సులను నడిపేది లేదంటూ తమిళనాడు ప్రైవేటు బస్ ఆపరేటర్లు భీష్మించుకున్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల ఇప్పటికే తమకు రూ.22 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రైవేట్ బస్ ఆపరేటర్లు చెబుతున్నారు.

### వివాదమేంటి??

శబరిమల సీజన్ ప్రారంభం కావడంతో.. ఎప్పటిలాగే తమిళనాడు ప్రైవేటు బస్ ఆపరేటర్లు కేరళకు సర్వీసులను ప్రారంభించారు. నిజానికి ప్రభుత్వ రవాణా సంస్థలు నడిపే బస్సుల సంఖ్య డిమాండ్‌కు అనుగుణంగా లేకపోవడంతో.. ఆ భర్తీని ప్రైవేటు బస్ ఆపరేటర్లు తీరుస్తున్నారు. 150 వరకు బస్సులు తమిళనాడులోని వేర్వేరు ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులను శబరిమలకు తీసుకువస్తుంటాయి. అయితే.. ఈసారి సీజన్ ప్రారంభమైనా.. తమిళనాడు బస్ ఆపరేటర్లకు



కేరళ రాష్ట్ర రవాణా శాఖ పర్మిట్లు ఇవ్వలేదు. పర్మిట్లు లేకుండా.. ఆల్-ఇండియా టూరిస్టు అనుమతి పత్రాలతో తమ రాష్ట్రంలోకి వచ్చే బస్సులకు భారీ జరిమానాలు విధించింది. దీంతో.. బస్ ఆపరేటర్లు కేరళకు బస్సులు నడిపేది లేదని తేల్చిచెప్పారు. 10 రోజుల క్రితమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రైవేటు బస్సుల యజమానుల సంఘం అధ్యక్షుడు ఎన్.అంబలగన్ మీడియాకు తెలిపారు.

### కేరళీయులకూ ఇబ్బందులే..

అయ్యప్ప భక్తులను శబరిమలకు తీసుకువచ్చే ప్రైవేటు బస్సులు.. తిరుగు ప్రయాణంలో తమిళనాడుకు వచ్చే కేరళీయులకు సేవలు అందిస్తున్నాయి. తమిళనాడులోని వేర్వేరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ బస్సులు సౌకర్యవంతంగా ఉంటాయి. ఈ విషయంలో భక్తులు, ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, కేరళ సర్కారు ప్రైవేటు బస్సులకు పర్మిట్లు ఇవ్వాలని, ప్రైవేటు బస్ ఆపరేటర్లపై వేధింపులను ఆపాలని అంబలగన్ డిమాండ్ చేశారు. భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, మినీ బస్సులకు కూడా అనుమతినివ్వాలని కోరారు. ఇందుకోసం కేరళ సర్కారుతో చర్చలకు సిద్ధమని పేర్కొన్నారు.

## రాహుల్ కు ప్రముఖుల లేఖ
## అనవసర ఆరోపణలు వద్దని సూచన

**న్యూఢిల్లీ :** భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది. ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు. ప్రజాస్వామ్యం, దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను విమర్శించడాన్ని వారు ఖండించారు. ఎస్ఐఆర్‌పై ఈసీ ఇప్పటికే వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే రాహుల్ గాంధీ ఈసీపై ఆరోపణలు చేయడం లేదని, వ్యతిరేకంగా వస్తే మాత్రం ఈసీని విలన్‌గా చిత్రీకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు రాజ్యాంగ ప్రక్రియను గౌరవించాలని, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకుని, విధానపరమైన ప్రకటనలతో పోటీ పడాలని వారు ఆ లేఖలో సూచించారు.

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత

లబంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని



యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది.

పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## హిందూ మహిళలు విల్లు రాయాలి..
## ఆస్తి వివాదాలపై సుప్రీంకోర్టు

దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ



నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ%-%లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.

## ఆత్మహత్య చేసుకుంటానని జీవిత భాగస్వామి
## బెదిరించడం క్రూరత్వమే: బాంబే హైకోర్టు

**ముంబై:** ఆత్మహత్య చేసుకుంటానని జీవిత భాగస్వామి పదే పదే బెదిరించడం క్రూరత్వమేనని హైకోర్టు తెలిపింది. అలాంటి పరిస్థితుల్లో వైవాహిక సంబంధాన్ని కొనసాగించడం అసాధ్యమని పేర్కొంది. ఒక వ్యక్తికి విడాకులు మంజూరు చేసింది. మహారాష్ట్రకు చెందిన దంపతులకు 2006లో వివాహమైంది. అయితే వైవాహిక గొడవల వల్ల 2012 నుంచి వారిద్దరూ విడిగా నివసిస్తున్నారు. భార్య తనను అనుమానించడంతోపాటు ఆత్మహత్యకు పాల్పడతానని పదే పదే బెదిరిస్తున్నదని భర్త ఆరోపించాడు. భార్య నుంచి విడాకులు కోరుతూ కుటుంబ కోర్టును ఆశ్రయించాడు. కాగా, 2019లో విడాకుల పిటిషన్‌ను కుటుంబ కోర్టు తిరస్కరించడాన్ని ఆ వ్యక్తి బాంబే హైకోర్టులో సవాల్ చేశాడు. ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. జీవిత భాగస్వామి ఆత్మహత్య చేసుకుంటానని పదేపదే బెదిరించడం క్రూరత్వానికి సమానమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచ్ ప్రస్తావించింది. మరోవైపు అలాంటి పరిస్థితుల్లో శాంతియుత వాతావరణంలో వైవాహిక సంబంధంలో జీవిత భాగస్వాములు కొనసాగడం అసాధ్యమని బాంబే హైకోర్టు తెలిపింది. ఆ దంపతులు దశాబ్ద కాలంగా విడివిడిగా నివసిస్తుండటంతో వారి మధ్య సామరస్యపూర్వక పరిష్కారం లేదా సయోధ్య సాధ్యం కాదని ధర్మాసనం భావించింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తికి విడాకులు మంజూరు చేసింది. అయితే సెటిల్‌మెంట్ కింద భార్యకు రూ. 25 లక్షలు ఇవ్వాలని, రెండు ఫ్లాట్‌ల యాజమాన్యం హక్కులు ఆమెకు బదిలీ చేయాలని ఆ వ్యక్తిని ధర్మాసనం ఆదేశించింది. గతవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

# పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**రాయిటర్స్ కథనం ఇదే...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కేవలం 16 నెలల వ్యవధిలో ఏకంగా 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను సాధించి దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసిన 42 ఏళ్ల నారా లోకేశ్, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక శక్తిగా నిలుస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో తమ పార్టీకున్న పలుకుబడిని ఉపయోగించుకుంటూ, అధికారిక జాప్యాన్ని అధిగమించి, బిలియన్ డాలర్ల ప్రాజెక్టులకు సైతం వేగంగా అనుమతులు సాధిస్తున్నారు. ఆయన తండ్రి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం, కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉండటం రాష్ట్రానికి ఎంతో కలిసి వస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యూహం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. టెక్ దిగ్గజం గూగుల్, భారతదేశంలోనే తన అతిపెద్ద పెట్టుబడిగా 15 బిలియన్ డాలర్లతో ఏపీలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. అదేవిధంగా, ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్



దాదాపు 17 బిలియన్ డాలర్ల పెట్టుబడితో భారీ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది.

అదానీ గ్రూప్ సైతం ఇప్పటికే రాష్ట్రంలో 5 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టగా, రాబోయే పదేళ్లలో మరో 12 బిలియన్ డాలర్లను పోర్టులు, సిమెంట్, డేటా సెంటర్లు, ఇంధన రంగాల్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు ప్రకటించింది. "మీ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదం కేవలం మాటలకే పరిమితం కాలేదు. మాలాంటి పెట్టుబడిదారులకు అది ప్రత్యక్ష అనుభవం" అని అదానీ గ్రూప్ అధినేత కరణ్ అదానీ స్వయంగా ప్రశంసించడం విశేషం. భారత్‌లో డేటా సెంటర్ కోసం గూగుల్ స్థలాన్ని అన్వేషిస్తోందని తెలియగానే లోకేశ్, ఆయన యువ అధికారుల బృందం రంగంలోకి దిగింది. పన్ను విధానాలు, డేటా భద్రత వంటి అంశాలపై గూగుల్ లేవనెత్తిన సందేహాలను కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించి, స్పష్టమైన హామీలు ఇప్పించారు. దీంతో నెలల వ్యవధిలోనే గూగుల్ ఒప్పందం ఖరారైంది. అదేవిధంగా, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం పొరుగు రాష్ట్రం నుంచి ముడి ఖనిజాన్ని తరలించేందుకు అవసరమైన 200 కిలోమీటర్ల స్లర్రీ పైప్‌లైన్‌కు ప్రధాని మోదీ నుంచి తక్షణమే అనుమతులు సాధించారు. "కేంద్ర ప్రభుత్వంలో మాకు బలమైన గొంతు ఉంది. దానివల్లే వేగంగా పనులు జరుగుతున్నాయి" అని లోకేశ్ చెబుతున్నారు. ఈ దూకుడుతో 2029 నాటికి రాష్ట్రానికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే, ఏపీ దూకుడుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పొరుగున ఉన్న కర్ణాటక, గూగుల్ డేటా సెంటర్‌ను తాము కోల్పోవడానికి కారణం ఏపీ ప్రభుత్వం విద్యుత్, నీరు, భూమి వంటివాటిపై భారీ రాయితీలు ఇవ్వడమేనని ఆరోపించింది. దీనిపై లోకేశ్ తనదైన శైలిలో స్పందిస్తూ, "ఆంధ్రా భోజనం కారంగా ఉంటుందంటారు. మా పెట్టుబడులు కూడా అలాగే ఉన్నట్లున్నాయి. కొందరు పొరుగువారికి ఆ సెగ అప్పుడే తగులుతోంది!" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ మేరకు రాయిటర్స్ తన కథనంలో ఈ వివరాలను వెల్లడించింది.

# కావేరి ..సూపర్
# సెహభాష్ అంటూ లోకేష్ కితాబు

**రాజమండ్రి :** చేసే పని ఏదైనా అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందంటారు. ఎక్కడో మూలన ఉన్నా కూడా మనం చేసే మంచి పని అదే పదిమందిలో సైతం గుర్తింపును తీసుకువస్తుందంటారు. ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న ఇష్టం, వినూత్న విద్యాబోధన చేయాలన్న తాపత్రయం, అంతకుమించి ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని కార్పోరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం.. వెరసి ఆ ఉపాధ్యాయురాలికి మరింత పట్టుదలన తీసుకువచ్చాయి. అందుకే కృత్యాధార విద్యాబోధనతో బట్టీపట్టించడానికి పూర్తిగా స్వస్తి పలికించి వారికి అర్ధమయ్యే రీతిలో ఆటపాటల ద్వారా పాఠాలు చెబుతూ పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. ఆమె అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట పురపాలక సంఘ పరిధిలో గొల్లపుంత శ్రీ శారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్ టీచర్ అమలదాసు కావేరి.. మండపేటలోని గొల్లపుంత వద్దనున్న శ్రీశారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఏడాది క్రితం వరకు అసలు విద్యార్థులు లేక మూతపడే పరిస్థితి వచ్చిపడింది. సరిగ్గా అదే సమయంలో సింగిల్ టీచర్‌గా అమలదాసు కావేరీ అక్కడ నియమితులయ్యారు పిల్లలు లేరని ఒకింత నిరుత్సాహపడిన ఉన్న ఇద్దరు విద్యార్థులకు వినూత్నంగా విద్యాబోధన సాగించారు కావేరి. దీంతో ఆ పిల్లల సమీపంలోని తల్లిదండ్రులకు ఈ విషయం తెలిసి మా పిల్లల్ని స్కూల్‌కు పంపిస్తామని ముందుకు వచ్చారు. దీంతో ఇప్పుడు 11 మంది విద్యార్థులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. పిల్లలు లేక మూతపడే స్థాయి నుంచి అక్కడ చదువుతున్న పిల్లలను చూసిన వారు తమ పిల్లల్ని కూడా ఇక్కడే చేర్పించాలన్నంతగా మార్పు తీసుకువచ్చారు కావేరీ. పిల్లలతో మమేకమై.. వారిలో ఒకరిగా కలిసిపోయి కృత్యాధార బోధనతో ముందుకు నడిపిస్తున్నారామె. ఇలా ఆటపాటలతో వినూత్న పద్ధతుల్లో నేర్పిస్తున్న పాఠాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడంతో అవి ప్రజల్లోకి వెళ్లడం.. ఆనోటా ఈనోట టీచర్ కావేరీ డెడికేషన్ గురించి తెలియడంతో పిల్లలు రావడం పెరిగింది. ఈ వీడియోలు ఇన్‌స్టా గ్రామ్‌లో వస్తుండడంతో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వరకు చేరాయి. ఆ టీచర్‌ను అభినందిస్తూ లోకేష్ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఉపాధ్యాయురాలు అమలదాసు కావేరి అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట పురపాలక సంఘ పరిధిలోని గొల్లపుంత శ్రీ శారదా మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఎస్‌జీటీగా



పనిచేస్తున్నారామె.ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతాలో టీచర్ కావేరి ని ప్రశంసిస్తూ చేసిన ట్వీట్ వైరల్ అయ్యింది. లోకేష్ తన ఎక్స్ ఖాతాలో కావేరి విద్యార్థులతో ఆడి పాడుతూ బోధిస్తున్న వీడియోను షేర్ చేస్తూ "ప్రయత్నమే తొలి విజయం. జీరో అడ్మిషన్ ఉన్న స్కూల్‌ని 11 విద్యార్థులతో నడిపిస్తున్న కావేరికి అభినందనలు. పిల్లల వయసు, ఆలోచనలకు తగ్గట్లు వినూత్నమైన బోధనా పద్ధతులతో పాఠాలు చెబుతున్న తీరు చాలా బాగుంది.. ఆటపాటలతో చదువు నేర్పిస్తూ నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలు, దేశభక్తిని బోధించడం చాలా సంతోషం, ఎఫ్ఎల్ఎన్, టీఎల్ఎం రీల్స్ తయారు చేసి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం ప్రశంసనీయం పర్యవరణ పరిరక్షణ లక్ష్యంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసిన మీ కృషి చాలా మందికి స్ఫూర్తినిస్తుందని అంటూ అభినందించారు..

**బోధనలోనూ ప్రత్యేక శైలిలో..**

మండపేట గొల్లపుంతలోని శ్రీ శారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సింగిల్ టీచర్‌గా పనిచేస్తున్న కావేరి పిల్లలకు తనదైన శైలిలో పాఠాలు చెప్పడమే కాకుండా నైతిక విలువలు, సాంస్కృతిక సాంప్రదాయాలు, దేశభక్తి భావాలు కూడా బోధిస్తున్నారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. పిల్లలతో ఆటపాటల ద్వారా పాఠాలు నేర్పించే ఆమె రీల్స్ ఇప్పుడు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. అంతే కాకుండా ఆడపిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలపై అప్రమత్తం చేస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి పిల్లల్ని అప్రమత్తం చేయడం, వారిలో ప్రతీ అంశంపై విషయ పరిజ్ఞానాన్ని సమపార్జన చేసేలా బోధించడం ఈ టీచర్ ప్రత్యేకం అంటూ విద్యార్థులు తల్లితండ్రులు కావేరీను అభినందనలతో ముంచెత్తుతున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ తన ప్రయత్నాన్ని అభినందిస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేయడంపై సంతోషం వ్యక్తంచేశారు టీచర్ కావేరి.. పిల్లలకు బట్టీపట్టే విధానాన్ని స్వస్తి పలికించి వారికి అర్ధమయ్యే రీతిలో పాఠాలు చెప్పడం ద్వారా వారిలో మరింత విజ్ఞానం, ఉత్సాహం కలుగుతుందని, అందుకే పిల్లలు స్కూల్‌కు చాలా ఉత్సాహంగా వస్తున్నారని తెలిపింది. లోకేష్ ట్వీట్ తర్వాత శారద మున్సిపల్ స్కూల్ కోసం సోషల్ మీడియాలో మంచి గుర్తింపు లభించింది..

## ఏపీలో మరో కొత్త నియోజకవర్గాలు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్

**విజయవాడ :** ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనపై మరోసారి చర్చ ప్రారంభం అయింది. బీహార్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించింది. దీంతో కేంద్ర ప్రభుత్వపరంగా నిర్ణయాలు శరవేగంగా తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా జమిలీ ఎన్నికలతో పాటు నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే రాజకీయంగా ముందుగా ఎన్డీఏ పక్షాలకు ప్రయోజనం కల్పించే విషయాలను మాత్రమే పెద్దపీట వేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన పూర్తి చేస్తే రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని అంచనా వేస్తోంది. ఇదే గాని జరిగితే ఏపీలో 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉంది. విభజన సమయంలోనే రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయని కేంద్రం స్పష్టం చేసింది. అయితే విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే ఇప్పుడు ఎన్డీఏ కూటమిలో టిడిపి కీలక భాగస్వామి కావడం.. రాజకీయంగా అనుకూలమైన వాతావరణం ఉండడంతో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం పూనుకుంటుందన్న టాక్ వినిపిస్తోంది.ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంటు స్థానాలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మరో 50 అసెంబ్లీ సీట్లు పెరిగే అవకాశం ఉంది. 225 అసెంబ్లీ సీట్లు వరకు వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. పార్లమెంట్ స్థానాలకు సంబంధించి ఐదు నుంచి ఏడు పెరిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే దాదాపు మరో 6 పదవులు పెరిగే అవకాశం ఉంది. మొన్నటి ఎన్నికల్లో పొత్తులో భాగంగా చాలామంది అవకాశాలు కోల్పోయారు. అటువంటివారు పునర్విభజనతో కొత్త నియోజకవర్గాల ఏర్పాటు అవుతుందని భావిస్తున్నారు. తమకు తప్పకుండా ఛాన్స్ వస్తుందని అంచనా వేస్తున్నారు.వాస్తవానికి దేశంలో జన గణన జరగాల్సి ఉంది. చివరిసారిగా 2011 లో జరిగింది. ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన జరగడం ఆనవాయితీగా వస్తోంది. కానీ 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా పడింది. ఇప్పటివరకు జనగణన పూర్తి చేయలేకపోయారు. అది జరిగితే కానీ కులగనన చేయలేరు. అయితే ఇప్పుడు జనగణన జరిగితే కానీ నియోజకవర్గాల పునర్విభజన చేయలేరని వార్తలు వచ్చాయి. అయితే దేశంలో ప్రజల కోసం ఎప్పుడైనా పాలనాపరమైన అంశాల్లో చేర్పులు మార్పులు చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోంది. అందుకే ఇప్పుడు జనగనన లేకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేయవచ్చని అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమికి అనుకూల వాతావరణం ఉండడంతో నియోజకవర్గాల పునర్విభజన చేయవచ్చని వార్తలు వస్తున్నాయి.అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఏపీ నుంచి బిజెపి ఆరు ఎంపీ సీట్లను పొత్తులో భాగంగా తీసుకుంది. అసెంబ్లీ సీట్ల పరంగా 10 సీట్లు మాత్రమే తీసుకున్న బిజెపి.. పార్లమెంట్ స్థానాల విషయానికి వచ్చేసరికి సింహభాగం ప్రయోజనాలను కోరింది. ఇప్పుడు కూడా పునర్విభజన ద్వారా పార్లమెంట్ సీట్లు పెరిగితే అది బిజెపికి లాభం. తప్పకుండా చంద్రబాబు పార్లమెంట్ స్థానాలైతే ఇట్టే ఇచ్చేస్తారు. రాష్ట్రంలో అధికారంలో ఉండడం చంద్రబాబుకు ముఖ్యం. కేంద్రంలో అధికారంలోకి రావడం బిజెపికి ప్రధానం. అందుకే పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా రెండు పార్టీలు అడుగులు వేస్తాయి. సహకరించేందుకు జనసేన సైతం సిద్ధంగా ఉంది. దీంతో పునర్విభజన జరిగి తీరుతుందని సంకేతాలు వస్తున్నాయి.

## సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం

-మొదటిపేజీ తరువాయి

జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి చేరుకున్న ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికారు. ఆ తర్వాత కుశ్వంత్ హాల్లో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ..."సత్యసాయి బాబా మన మధ్య భౌతికంగా లేనప్పటికీ ఆయన స్థాపించిన సంస్థలు గ్రామీణ అభివద్ధి, ప్రజలకు వైద్యం లాంటి సేవల్ని అందిస్తున్నారు. శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవటం మనకు ఓ వరం. బాబా పాటించిన ప్రేమ, సేవ భావన ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తోంది. బాబా జీవితమే వసుధైక కుటుంబకం అనే భావనతో ఉండేది. మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం. కోట్ల మంది బాబా భక్తులు దేశవ్యాప్తంగా మానవ సేవే మాధవ సేవ అని భావించి సేవలు అందిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఎక్కడ ప్రకతి వైపరీత్యం వచ్చినా శ్రీసత్యసాయి సేవా దళ్ సభ్యులు ప్రజలకు సేవలందిస్తున్నారు. భుజ్ భూకంపం సమయంలో సేవాదళ్ చేసిన సేవలు నాకు బాగా గుర్తున్నాయి. 3 వేల కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చారు. వైద్యం ఉచితంగా అందిస్తున్న సంస్థలను బాబా నిర్మించారు. సుకన్య సమద్ధి యోజన కోసం వేల మంది బాలికలకు ఆర్థిక సాయం అందిస్తోంది ట్రస్టు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 4 కోట్లకు పైగా సుకన్య సమద్ధి యోజన ఖాతాలు ఉన్నాయి. రూ. 3.25 లక్షల కోట్లకు పైగా నిధులు ఈ ఖాతాల్లో ఉన్నాయి. వారణాసి ఎంపీగా అక్కడ 27 వేల మంది బాలికలకు సుకన్య సమద్ధి యోజన కింద నిధులు జమ చేయించాను. సోషల్ సెక్యూరిటీ కవరేజ్ కోసం దేశంలో చాలా పథకాలను ప్రారంభించాం. వీటిపై విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. శ్రీసత్యసాయి ట్రస్టు తరపున వంద గిర్ జాతి గోవులను పేదవారికి నా చేతుల మీదుగా అందించటం సంతోషంగా ఉంది. పేద ప్రజల జీవితాలు ఈ గోవుల ద్వారా పెను మార్పు వస్తుంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా వారణాసిలో 480కి పైగా గిర్ జాతి ఆవులను పేదవారికి అందించాం. ఇప్పుడు వెయ్యికి పైగా గిర్ ఆవులు ఆ ప్రాంతంలో తయారు అయ్యాయి. రువాండాలో 200కు పైగా గిర్ ఆవులు ఉన్నాయి. గోవుల దానం లాంటి సంప్రదాయం అక్కడ కూడా ఉంది. గోసంపద ద్వారా పాల ఉత్పత్తి, పోషకాహారం, సోషల్ ఇమ్యూనిటీ లాంటివి పెరుగుతాయి. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళ్తోంది. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం. వోకల్ ఫర్ లోకల్ అనే మంత్రాన్ని అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను. స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తే ఆత్మనిర్భర్ భారత్ తయారైనట్టే. శ్రీ భగవాన్ సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాల ద్వారా ముందుకు వెళ్లాలి. "అని ప్రధాన మంత్రి సూచించారు.

## దైవ స్వరూపుడు సత్యసాయి బాబా

-మొదటిపేజీ తరువాయి

కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందించారు. 102 సత్యసాయి విద్యాలయాలు...60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా. ప్రేమ, సేవ, ప్రశాంతత, పరిష్కారానికి బాబా ప్రతిరూపం. లవ్ ఆల్ సర్వ్ ఆల్ హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్ అనేది శ్రీసత్యసాయి మనకు చూపిన దారి. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంతోషం అనే భావనతో బాబా జీవించారు. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఇవాళ ఆయన శతజయంతి వేడుకలు జరుపుకుంటున్నాం. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన సత్యసాయి బాబా దాన్నే బోధించారు... ఆచరించారు... ఫలితం చూపించారు. ప్రేమ ఒక్కటే మతం, హదయం ఒక్కటే భాష, మానవత్వమే కులం, అన్నిచోట్లా దైవం ఉన్నారని బాబా బోధించారు. నాస్తికుల్ని సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారు. వేర్వేరు దేశాలు వేర్వేరు ప్రాంతాల ప్రజలను మనో దర్శనంతో ప్రభావితం చేశారు మానవ సేవే మాధవ సేవ అనే ఆయన భావనతో శ్రీసత్యసాయి భక్తులు మానవాళికి సేవలు అందిస్తున్నారు. భక్తుల్ని ఎంతో ప్రేమగా 'బంగారూ'... అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుంది. బాబాతో నాకు ఎన్నో అనుభవాలు ఉన్నాయి. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు నాతో చర్చించారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందించారు. 102 సత్యసాయి విద్యాలయాలు...60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయి. సూపర్ స్పెషాలిటీ, జనరల్ ఆస్పత్రులు, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలందుతున్నాయి. రాయల సీమ ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రశాంతి నిలయాన్ని తాకట్టుపెట్టి అయినా ప్రాజెక్టును పూర్తి చేయాలనుకున్నారు. ఈ విషయం తెలిసి భక్తులు ముందుకు వచ్చి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చారు. రూ.550 కోట్లు ఖర్చు పెట్టి ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలు, 30 లక్షలకు పైగా జనాభాకు నీరిచ్చారు. చెన్నై డ్రింకింగ్ వాటర్ మోడర్నైజేషన్ స్కీంకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి స్ఫూర్తిని, ఆయన చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి. రాష్ట్రప్రభుత్వం భగవాన్ శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. "అని సీఎం చంద్రబాబు వెల్లడించారు

## నేను రైతు బిడ్డను.. రైతుల కష్టాలు తెలుసు

-మొదటిపేజీ తరువాయి

పథకం కింద ఆర్థిక చేయూతకు నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మొదటి విడతలో ఈ ఏడాది ఆగస్టు 2న రూ.7 వేల చొప్పున రూ.3,174 కోట్లు అన్నదాతల ఖాతాలకు జమ చేసినట్లు గుర్తు చేశారు. రైతులు అందరూ టెక్నాలజీ వినియోగిస్తేనే సాగు వ్యయం తగ్గుతుంది. అన్నదాతలు వ్యవసాయంలో పాత విధానాల్ని వదిలి కొత్త మార్గాల్ని ఆన్వేషించాలి. కొన్ని ప్రభుత్వాలు ఆదుకుంటాయి, మరికొన్ని ఆదుకోవు. అప్పుడు రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నాయి కాబట్టే రైతులకు మేలు జరుగుతోంది. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటివాటిల్లో మనం ముందు ఉండాలని సీఎం పేర్కొన్నారు.

## ఉలిక్కపడ్డ అనకాపల్లి..
## ఇద్దరు విదేశీయుల సంచారం..
## కట్‌చేస్తే.

**విశాఖపట్టణం :** అనకాపల్లిలో తీవ్ర కలకలం రేగింది. అనుమాన్నాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కాకినాడ నుంచి వెళుతుండగా పట్టుకున్నారు. నిఘా వర్గాల కీలక సమాచారం ఇవ్వడంతో అనకాపల్లి పోలీసులు అలర్ట్ అయ్యారు. పట్టుబడిన వారిలో ఒక వ్యక్తి, బాలిక ఉన్నారు. బంగ్లాదేశ్ బోర్డర్ దాటి భారత్‌లోకి ప్రవేశించినట్లు గుర్తించారు. తీవ్ర కలకలం సృష్టించిన ఘటనతో అనకాపల్లి ఉలిక్కిపడింది.అనకాపల్లిలో తీవ్ర కలకలం రేగింది. అనుమాన్నాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కాకినాడ నుంచి వెళుతుండగా పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో ఓ వ్యక్తి, బాలిక ఉన్నారు. అనకాపల్లి పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. నిఘా వర్గాల సమాచారంతో ఓ బాలిక, మరో వ్యక్తి అనకాపల్లి రైల్వే స్టేషన్ పాత బుకింగ్ కౌంటర్ వద్ద ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వ్యక్తి పేరు విక్రమ్ అలీ అలియాస్ మహమ్మద్ తయ్యబ్‌గా పోలీసులు గుర్తించారు. ఇతను 2012లో భారత్‌లోకి చొరబడ్డాడు. ఉత్తర ప్రదేశ్ అలీగడ్‌లో 10 ఏళ్లపాటు నివాసమున్నాడు. ఆ తర్వాత కాకినాడకు మకాం మార్చిన తయ్యాబ్.. మూడేళ్లుగా కాకినాడలోనే నివాసం ఉంటున్నాడు బంగ్లాదేశీ బాలికను పెళ్లి చేస్తానని నమ్మించి బోర్డర్ దాటించాడు తయ్యబ్. ఆ తరువాత ఆమెను తీసుకోచ్చి రెండు నెలలుగా కాకినాడలోని బంధించాడు. ఈ విషయం తెలుసుకున్న నిగా వర్గాలు ఇద్దరి కదలికలను గమనించారు. వారు కాకినాడ నుంచి అనకాపల్లి వరకు వచ్చినట్టు తెలుసుకొని అనాపల్లి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. విక్రమ్ అలియాస్ తయ్యబ్ సహా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. విచారించి అసలు విషయాన్ని తెలుసుకున్నారు.తయ్యబ్ పై ఫోక్సో, ఫారినర్ యాక్ట్, పాస్పోర్ట్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్టు అనకాపల్లి సిఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. అలాగే అతన్ని కోర్టులో హాజరుపర్చగా కోర్టు తయ్యబ్‌కు 14 రోజుల రిమాండ్ విధించిందని తెలిపారు. బాలికను చిల్డ్రన్స్ హోమ్‌కు తరలించామన్నారు. ఈ కేసులో మరికొంత సమాచారం సేకరించేందుకు నిందితుడిని కస్టడీకి తీసుకొనే అంశాన్ని పరిశీలిస్తున్నామని పోలీసులు చెప్పుకొచ్చారు.

# విత్తనం నుండి విక్రయం దాకా అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**కనేకల్ మండల, విలేఖరి మాల్యం కిరణ్ కుమార్ (శుభోదయం న్యూస్):**



విత్తనం నుండి విక్రయం వరకు ప్రతి అడుగులోనూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండవ విడుదల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల పట్ల ఎంతో బాధ్యతగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంలో చంద్రబాబు పాలన అనుభవం, పాలనదక్షత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉజ్వల భవిష్యత్తు దిశగా రాష్ట్రాన్ని ఆయన ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రజల కోసం, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. పాలన పగ్గాలు చేపట్టిన ఒకటిన్నర ఏడాదిలో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత అందిస్తూ వారిని వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తూ వస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ రెండవ విడత కింద రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 42,533 మంది రైతులకు రూ.28.97 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న ప్రజా సమస్యల పరిష్కారంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. రిస్కు తీసుకున్నప్పుడే ఫలితం గొప్పగా ఉంటుందని పలు సందర్భాల్లో చంద్రబాబు నాయుడు నిరూపిస్తూ వస్తున్నారన్నారు. భారీ వరదలకు తుంగభద్ర ప్రాజెక్టు గేటు వరదల్లో కొట్టుకుపోయిన సందర్భంలో అందరిలో ఆందోళన నెలకొందన్నారు. అనుభవమున్న నిపుణులను పంపించి ఎంతో చాకచక్యంగా ఆయన సమస్యను సరిదిద్దారన్నారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య తలెత్తిన సందర్భంలో తనకున్న పాలన అనుభవంతో తక్కువ సమయంలోనే రాష్ట్రంలో సమస్యను చక్కదిద్దారన్నారు. ఉన్నతాధికారులు, మంత్రుల వెంట పడి రాయదుర్గం నియోజకవర్గానికి అధిక శాతం యూరియా తీసుకురావడంలో తాను కూడా సఫలీకృతమైనట్లు వెల్లడించారు. వ్యవసాయాన్నీ లాభసాటిగా మార్చేందుకు, కష్టాన్ని నమ్ముకున్న రైతులు నష్టపోకూడదన్న ఉద్దేశంతో ఆర్థిక చేయూత అందిస్తూ ప్రోత్సహిస్తూ వస్తోందన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్బుగా చేసే ప్రయత్నం మొగ్గ తొడుగుతోందన్నారు. పండ్ల తోటలను భారీ ఎత్తున ప్రోత్సహించి రైతులను ముందుకు నడిపించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందన్నారు. రాయదుర్గం ప్రాంతంలో ఎప్పటి నుంచో వివిధ రకాల పండ్ల తోటలు రైతులు సాగు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి మరింత సహాయ సహకారాన్ని తీసుకొని ఈ ప్రాంతాన్ని ఉద్యాన పంటలకు ప్రసిద్ధి కేంద్రంగా మార్చడానికి ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే కాలవ హామీ ఇచ్చారు. ఈసారి డిసెంబర్ లోనే వరి విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయించి ప్రభుత్వం తరఫున కనీసం మద్దతు ధరపై ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏ.వన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ కన్వీనర్ లాలేప్ప, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్,రమేష్, రైస్ మిల్ చంద్ర, ఎస్.కె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# బాలలచే వెట్టిచాకిరీ దారుణం



ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించబడుతున్నది. 1954, డిసెంబరు 14న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1956 నుంచి ప్రపంచ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహించాలని అన్ని దేశాలకు సూచించింది. 1959, నవంబరు 20న ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ బాలల హక్కుల ప్రకటనను ఆమోదించింది..1989, నవంబరు 20న బాలల హక్కులపై సంప్రదాయ ఆచరణను ఆమోదించింది. చాలా దేశాలు ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ సూచించిన నవంబరు 20న ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరి కొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హెూటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం.యజమానులు చెప్పిందేచట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజ మాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగ జేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించా లని రాజ్యాంగం ఆదేశిం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలా మంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠ శాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొం దించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# రేపటి దిశానిర్దేశకులు బాలలే

నేటి బాలలే రేపటి భావి ప్రపంచ పౌరులు. బాల్యం ఆనందాలకు చిరునామా. బాల్యం సున్నితం, బహు సుందరం. బాల్యం అద్వితీయ అనుభవాల నెలవు. అందరం బాల్యదశ నుండి ఎదిగిన వారమే. కుటుంబ సంతోషాలకు ప్రేరణ చిరునవ్వుల చిన్నారులు. పిల్లలకు ప్రశ్నించడం, తెలుసు కోవాలనే తపన ఉండడం గమనిస్తుంటాం.సమాజంలో ఒక ప్రధాన భాగమైన బాలల భవితను సన్మార్గంలో నిర్మించాల్సిన కనీస బాధ్యత నేటి తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, పౌర సమాజంపై ఉన్నది. నేటి చిన్నారులకు కూడా మనతో సమానంగా మానవ హక్కులు ఉంటాయని గమనించాలి. నేడు బాల్యం ఛిద్రం అయితే రేపటి తరం నిర్వీర్యం అవుతుంది. నేటి బాలల అభ్యున్నతికి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగితేనే బంగారు భవిష్యత్తు ఆవిష్కృతం అవుతుంది. 2వ ప్రపంచ యుద్ధం తర్వాత విశ్వ బాలల దీన పరిస్థితులను, ముఖ్యంగా యూరోప్ ప్రాంత చిన్నారుల మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడానికి ఐరాస అంగమైన యూనిసెఫ్ దిద్దుబాటు చర్యలకు పూనుకోవడం జరిగింది. నాడు బాలల హక్కుల పరిరక్షణ సదస్సులో తీసుకున్న తీర్మానం మేరకు పిల్లలకు మానవ హక్కులు ఉంటాయని, వాటిని అమలు చేయాలని, అవగాహన కల్పించాలని, చర్చించి తగు సమాధానాలు వెతకాలని, బంగారు బాటలు వేయాలనే పలు సదుద్దేశాలతో ప్రతి ఏట యూనిసెఫ్ నాయకత్వంలో 20 నవంబర్ రోజున ఐరాస సభ్య దేశాలు "ప్రపంచ బాలల దినోత్సం(వరల్డ్ చిల్డ్రన్స్ డే)" ఘనంగా నిర్వహించడం 1990 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ బాలల దినోత్సవం –2025 ఇతివృత్తంగా "నేటి పిల్లలపై పెట్టుబడి రేపటి ఉజ్వల భవిష్యత్తుకు పెట్టుబడి" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. భారత్‌లో ప్రతి నవంబర్ 14న "జాతీయ బాలల దినాన్ని", 01 జూన్‌న "అంతర్జాతీయ బాలల దినం" కూడా పాటిస్తున్నామని మనందరికీ తెలుసు. పిల్లలకు చదువులతో పాటు ఆటపాటలు, లలిత కళల పట్ల ఆసక్తిని గమనించి శిక్షణను ఇవ్వడానికి పెద్దలు చొరవ చూపాలి. ప్రపంచ బాలల హక్కులను నిర్లక్ష్యం చేయడం, అపార్థం చేసుకోవడం, కాలరాయడం నిత్యం జరుగుతూనే ఉన్నాయి. నేటి బాలల సంక్షేమ చర్యలే రేపటి ప్రపంచ ఉజ్వల భవితకు రాచబాటలు మరిచిపోతున్నాం. ఆధునిక ప్రపంచ బాలలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పేదరికం, ఆకలి కేకలు, పోషకాహారలోపాలు, అవిద్య, సామాజిక మాధ్యమాల దురలవాటు, సహచరుల ఒత్తిడి, స్క్రీన్ టైమ్ అవలక్షణాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, చదువుల ఒత్తిడి, స్థూలకాయం, శారీరక ఎదుగుదల లోపించడం, అనవసర ఆందోళనలు, భావోద్వేగ సవాళ్లు, లైంగిక వేధింపులు, సురక్షిత నీటి కొరత, బాల కార్మిక అవస్థలు, లింగ–ఆధార హింస, యుద్ధ దేశాల్లో దుష్ప్రభావాలు, వలసల దుఃఖాలు, గృహ వసతులు, పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వాతావరణ మార్పులతో అనారోగ్యాలు, కాలుష్య ప్రతికూలతలు, కుటుంబ సమస్యలు, అక్రమ రవాణాలు, జాతి వివక్షలు, మానసిక సమస్యలు లాంటివి గుర్తించబడినవి. విశ్వ బాలల హక్కులు ఎలాంటి చర్చలను తావులేనివి. బాలల హక్కులను కావరాయడం అంటే రేపటి వారి ఉజ్వల భవిష్యత్తును పాతరేయడమే. నేడు, రేపు, భవిష్యత్తులో సదా ప్రపంచ మానవాళి సంతోషంగా ఉండాలంటే బాలల పెంపకంలో అతి శ్రద్ధ అనివార్యం. పిల్లల ఆలోచనలు విందాం. వారిలో దాగిన సృజనను ప్రోత్సహిద్దాం. వారి అనుమానాలను ఓపికగా నివృత్తి చేద్దాం. వారి సున్నిత మనసులను ఆప్యాయంగా ఆదరిద్దాం.

## వైయస్ జగన్ ను కలిసిన ఎంజీ రెడ్డి


**తనకల్లు మండల, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):**



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి బుధవారం తాడేపల్లి లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పుష్ప గుచ్చం అందజేశారు. కదిరి నియోజక వర్గం లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు వైఎస్ జగన్ సూచించారు. కార్యక్రమంలో కదిరి నియోజక వర్గ సమన్వయ కర్త బీఎస్ మక్బూల్ ఆహమ్మద్ పాల్గొన్నారు.

## గురిజే పల్లిలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ముఖ్యమంత్రి నిధుల విడుదల కార్యాక్రమం ప్రత్యక్ష వీక్షణం

**ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్):**




రైతులకు పంట పెట్టుబడి సహాయంగా అందిస్తున్న అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం డబ్బులు రైతుల ఖాతాలల్లో జమ కానున్నాయి. రెండో విడత నిధులు కేంద్ర ప్రభుత్వంతోపాటు ఏపీ ప్రభుత్వం జమ చేయనుంది. కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, ఏపీ ప్రభుత్వం రూ.5 వేలు రైతులకు ఇస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా యర్రగొండపాలెం మండలం గురిజెపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చెయనున్న అన్నదాత సుఖీభవ కార్యాక్రమం ప్రత్యక్ష ప్రసార వీక్షిణం వ్యవసాయ శాఖ అధ్వర్యంలో ఎర్పాటు చెసారు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎరిక్షన్ బాబు అధికారులతో కలిసి ప్రత్యక్షప్రసారం వీక్షించించారు అనంతరం వ్యవసాశాఖ శాఖ వారు యర్రగొండపాలె నియోజక వర్గంలో విడుదలైన అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకం కు సంబందించిన డబ్బుల చెక్కును ఇరవై ఆరు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల తొంబైఎనిమిది వేల చెక్కును విడుదల చెసారు...ఈ కార్యాక్రమంలో వ్యవసాయ అధికారులు మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి జిల్లాతెలుగుయువత నాయకులు వేగినాటి శ్రీనీవాస్ గురిజెపల్లి పార్టీ నాయకులు కందుల నారయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్


**సికింద్రాబాద్ :** నియోజకవర్గంలో 56 కుటుంబాలకు మంజూరు అయిన అఓఖీఈ చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, నిరుపేదలందరూ వైద్య ఖర్చులకోసం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో అఓఖీఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా పేదలు లబ్ధి పొందుతున్నారని, పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం,గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపుతున్నారని అన్నారు

## మావోయిస్టులు లొంగిపోవాలి.. మావోయిస్టు దళ మాజీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్

**హైదరాబాద్ :** మావోయిస్టులు లొంగిపోవాలని కోరుతున్నట్లు మావోయిస్టు దళ మాజీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో మల్లోజుల వీడియో సందేశం పంపారు.నిన్నటి ఎన్‌కౌంటర్‌లో హిడ్మా సహా ఆరుగురు చనిపోవడం బాధాకరం అని మల్లోజుల పేర్కొన్నారు. మావోయిస్టులు లొంగిపోవాలని కోరుతున్నాను అని చెప్పారు. మారిన పరిస్థితుల దృష్ట్యా సాయుధ పోరాటం కొనసాగించలేం. ప్రజల్లో చేరి పోరాటం చేయాలని కోరుతున్నా. ప్రజల్లో ఉండి రాజ్యాంగబద్ధంగా పోరాటం సాగించాలి. పరిస్థితులు మారుతున్నాయి.. దేశం కూడా మారుతోంది. ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతో పాటు పలువురి ప్రాణాలు పోయాయి. మావోయిస్టులు ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించింది అని మల్లోజుల పేర్కొన్నారు. లొంగిపోవా లనుకునే మావోయిస్టులు నన్ను సంప్రదించొచ్చు. నా ఫోన్ నంబర్ 8856038533 కు సంప్రదించవచ్చు అని మల్లోజుల సూచించారు.

## బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజ్ లో చోరీ

**ఇద్దరు అరెస్ట్, ఒక మైనర్ బాలుడు.. పరారీలో ముగ్గురు**



**రంగారెరడ్డి :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 10వ తేదీన జరిగిన బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజ్ దొంగతనాన్ని రాచకొండ పోలీసులు ఛేదించారు. అంతరాష్ట్ర దొంగలు ఇద్దరు, ఒక మైనర్ బాలుడిని పట్టుకున్నారు. గుజరాత్ కి చేందిన ఏ3 రాజ్ మనోహర్ పవర్ (22) మధ్యప్రదేశ్ కి చెందిన ఏ4 రితిక్ ఏ రితిక్ మోహిత్ (24) ఒక మైనర్ బాలుడు దొరికారు. పరారీలో గుజరాత్ కి చెందిన దినేష్ మోహిత్ (27), మధ్యప్రదేశ్ కి చెందిన అరుణ్ మోహిత్ (18), మహారాష్ట్ర కి చెందిన విలాస్ చౌహాన్ (22) వున్నారు. నిందితుల వద్ద నుండి 37 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. వీరు గూగుల్ మ్యాప్ లో కాలేజీల లొకేషన్లు చూసుకొని చోరీలకు పాల్పడుతున్నారని డీసీపీ అనురాధ వెల్లడించారు. గుజరాత్ ఉమద్గవ్ కి చెందిన నిందితులు కాలేజీలను టార్గెట్ చేయడంలో దిట్ట. గుజరాత్ లోని ఉమద్గవ్ గ్రామములో ఉన్న వారు మొత్తం కూడా చోరీలకు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో చోరీ చేసిన డబ్బులతో గుజరాత్ లోని పలు ప్రదేశాలలో భూములు కొన్నారు. నిందితుల కోసం 20మంది ప్రత్యేక టీమ్స్ లతో గుజరాత్లో సుమారు 1000 సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకున్నారు.

# అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

చింతూరు మండలం, రిపోర్టర్ బి దిలీప్ (శుభోదయం న్యూస్):

ఈనెల 24వ తేదీన చింతూరు డివిజన్ కేంద్రంలో జరిగే అమరవీరుల సంస్మరణ బహిరంగ సభకు,ప్రజా కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని,కళారూపాలు ప్రదర్శించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఐ.వి. పిలుపునిచ్చారు. బుధవారం నాడు చింతూరులోని ప్రజానాట్యమండలి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సోడె దుర్గారావు అధ్యక్షతన జరిగిన,జిల్లా కమిటీ సమావేశంలో ఐ.వి. పాల్గొని మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంతమైన ఈ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల హక్కుల కోసం,వారి సంస్కృతి సంప్రదాయాల రక్షణ కోసం, ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన,అమరవీరులను స్మరించుకోవడానికి జరుగుతున్న అమరవీరుల సంస్మరణ సభకు ప్రజానాట్యమండలి కళాకారులు,గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన కళాకారులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని, తమ కళారూపాలతోటి అమరవీరులకు నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.రేల,డోలుకొయ్యలు,




డప్పులు,సంప్రదాయం నృత్యాలు,దింసా,డాన్సులు, వివిధ కళారూపాలతోటి కళాకారుల ప్రదర్శన నిర్వహించటం ద్వారా అమరవీరులకు ఘనమైన నివాళులర్పిస్తామని ఈ సమావేశంలో పాల్గొన్న పి.ఎన్.ఎం.జిల్లా కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.ఎన్.ఎం జిల్లా నాయకులు సిహెచ్ సుబ్బారావు,కారం కన్నారావు పట్రా రమేష్, కొరసా రవి,మోసం హరీష్, చిలకం పవన్ కుమార్,సున్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత పిఎం కిసాన్ మరి అన్నదాత సుఖీభవ ఆరు కోట్ల 48 లక్షలు జమ

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):



సి బెలగల్ మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన రెండవ విడత పిఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ సంబంధించి మండల మొత్తానికి 6.48 (ఆరు కోట్ల 48 లక్షల) రూపాయలు డబ్బు రైతుల ఖాతాలో జమవుతుందని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తెలియజేశారు. పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ కు సంబంధించి అర్హులైన 10133 కుటుంబాల రైతులకు అన్నదాత సుఖీభవ కింద 5.7 (కోట్ల ఏడు లక్షల) రూపాయలు జమ అవుతుందని, అదేవిధంగా పిఎం కిసాన్ కి సంబంధించి 1.41 లక్షల రూపాయల డబ్బు జమవుతుందని వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ చెక్కును రైతులకు విడుదల చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడిలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 36818 మంది రైతులకు 24 కోట్ల 66 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ,పి యం కిసాన్ చెక్కును విడుదల చేసి రైతులకు అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2వ విడత అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ డబ్బులు వారి వారి ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్రం వాటాగా 2000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం వాటాగా 5000 రూపాయలను మొత్తం 7000 రూపాయలు ఒక్కొక్క రైతు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ చీదరాల.దుర్గా పార్వతి మధుబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి,




మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చీదరాల. మధుబాబు, అగ్రికల్చర్ ఏడి సుబ్బారావు, ఏవో కోటగిరి. మురళీకృష్ణ, లింగపాలెం మండల ఏవో ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న రోడ్లు తవ్వేశారు. ఇసుక పోశారు కానీ కొత్త రోడ్లు వేయలేదు

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):

జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలోని సాయి దుర్గ హాస్పిటల్ ఎదురుగా గల 20వ వార్డులోని టీచర్స్ కాలనీ నందు రెండు వీధులలో ఉన్న మంచి రోడ్లను తవ్వేసి, మట్టి బయటపడేసి, కొత్త రోడ్లు వేసే నిమిత్తం ఇసుక తోలారు. ఇది జరిగి సుమారుగా ఐదు నెలలు అయ్యింది. అప్పటి నుండి ఈ కాలనీవాసులు ఇబ్బందులకు అంతులేకుండా పోయింది ఇంట్లోకి వెళ్ళటానికి ఇసుక బస్తాలుతో వేసుకున్న మెట్లు ఎక్కలేక మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీని నిమిత్తం ఎన్నిసార్లు కమిషనర్,కలిసిన పని జరగలేదు.కాంట్రాక్టర్ కలిసిన ఒకటే సమాధానం పాత బిల్లులు పాస్ అవ్వట్లేదు. బిల్లులు పాస్ అవ్వగానే చేస్తామ



నేది ఆయన వాదన. బిల్లులు పాస్ ఎప్పుడవుతాయో తెలియదు కానీ ఈ రెండు రోడ్లలో నివసించే నివాసులకు మాత్రం కష్టాలకు అంతే లేకుండా పోయింది. కాబట్టి అధికారులు కల్పించుకొని ఈ కాలనీకి రోడ్లు వేయించవలసినదిగా కాలనీవాసులు కోరుతున్నారు.

## చింతలపూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీమతి ఇందిరాగాంధీ 108 జయంతి వేడుకలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ 108 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు జగ్గవరపు పెద్ద కోటిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు మరువలేనివని పార్టీ అధ్యక్షురాలు ఇందిరా గాంధీ దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు ఈ వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగ్గవరపు పెద్ద కోటి రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ సందిపం సుందరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ జగ్గవరపు సుభాష్ చంద్రబోస్ రెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇసంపల్లి సుందర్ రావు జిల్లా జాయింట్ సెక్రెటరీ తాణంకి రమేష్ మరియు గార్లపాటి మురళి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇందిరాగాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించారు

## జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మిక ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ కె వి.నాగ ప్రభు కుమార్,తనిఖీ



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్)

జంగారెడ్డిగూడెంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్స్టేషన్ ఆకస్మిక తనిఖీ లో భాగంగా రికార్డులు అన్నిటినీ పరిశీలించి, తదుపరి సిబ్బందికి నాటు సారాయికి సంబంధించిన సమాచారం సేకరించాలని మరియు తెలంగాణ ఇతర రాష్ట్రలా నుంచి సుంకం చెల్లించని మద్యం పై నిఘ ఉంచాలని, పలు సూచనలు చేశారు జంగారెడ్డిగూడెం మరియు పోలవరం స్టేషన్ల పరిధిలోని అన్ని మద్యం షాపులలో ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ను ఇన్స్టాల్ చేయించి, అమ్మకాలు పూర్తిగా స్కాన్ విధానంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు అసిస్టెంట్ కమిషనర్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి మద్యం సీసాపై ఉన్న క్యూ.ఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా మద్యం యొక్క నాణ్యత, తయారీ వివరాలు, మరియు లైసెన్సు స్థితి గురించి వినియోగదారులు సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఇది నకిలీ మద్యం విక్రయాలను అరికట్టడమే కాకుండా, పారదర్శకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఎక్సైజ్ సిబ్బందిని మద్యం షాపుల వద్ద యాప్ వినియోగాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, అమలు చేయని షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినియోగదారులు కూడా ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి కొనుగోలు చేయడం ద్వారా నాణ్యమైన మద్యం పొందగలరని, వినియోగదారులకు ఈ యాప్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు పోస్టర్లు, డెమో కార్యక్రమాలు, మరియు పబ్లిక్ అవగాహన ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మద్యం విక్రయ వ్యవస్థలో సాంకేతికతను వినియోగించడం ద్వారా అక్రమ రవాణా, నకిలీ సీసాలు, మరియు అక్రమ నిల్వలపై నియంత్రణ సాధ్యమవుతుందని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు,పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర బ్రహ్మం,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పంపిణీ కార్యక్రమం

దోర్నాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య(శుభోదయం న్యూస్):



ప్రకాశం జిల్లా దోర్నాల మండలంఈ రోజు అనగా తేది :19.11.2025 న అన్నదాత సుఖీభవ – పి యం కిసాన్ 2025–26 రెండవ విడత పంపిణి కార్యక్రమం యర్రగొండ పాలెం నియోజకవర్గం స్థాయి కార్యక్రమం గురిజెపల్లి గ్రామం లో నిర్వహించడం జరిగింది. ఈ పథకం కింద దోర్నాల మండలం లో మొత్తం 6309 రైతు కుటుంబాలకు 4.10 కోట్ల రూపాయలు ఈ రోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు నగదు ను వారి ఖాతా లో ఆన్లైన్ ద్వారా జమ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ తెలిపారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం -ఏపీడి లోకేశ్వర్

జిల్లా స్టాఫ్, రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ ఏపిడి లోకేశ్వర్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించి, ఆయన మాట్లాడుతూ ఈ కేవైసీ, హార్టికల్చర్, మినీ గో కులాలు, ప్లానింగ్ ప్రాసెస్, 100 డేస్ కుటుంబాలు పెంచాలి, అన్న అంశాల పైన, గ్రామపంచాయతీ వారిగా, టెక్నికల్ అసిస్టెంట్ వారీగా, ఉపాధి హామీ పథకం అమలు గురించి సమీక్షిస్తూ, పండ్ల తోటలు ఈ ఆర్థిక సంవత్స రంలో 500 ఎకరాలు మొక్కలు నాటాలని తెలియజేశారు , ప్రతిరోజు గ్రామాలకు వెళ్లాలి, పెండింగ్ ఉన్నవి పూర్తి చేయాలి, సరైన టైమ్ కు వచ్చి ఏ రోజు పని ఆరోజు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో రామన్న, సాంకేతిక సహాయకులు ,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల సుస్థిర అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ భవనంలో మండల అభివృద్ధి అధికారి రాణమ్మ సర్పంచులు మరియు గ్రామపంచాయతీ సెక్రటరీలతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు లో భాగముగా తెమ్స్ 5 స్వచ్ఛత మరియు హరిత గ్రామములు పై పంచాయతీ అభివృద్ధి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది అని మండల అభివృద్ధి అధికారి రాణమ్మ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాల ఏఓ శ్రీనివాసులు వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు..

## మాక్ అసెంబ్లీకి చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కనిపెడ వంశీక

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా చింతలపూడి అసెంబ్లీకి వెళ్ళబోవుతున్న మన చిన్నారి వంశిక ను చింతలపూడి శాసన సభ్యుల వారి క్యాంపు కార్యాలయం లొ అభినందించిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ,ఈనెల 26న నిర్వహించే మాక్ అసెంబ్లీకి చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం, వేములపల్లి గ్రామానికి చెందిన వంశిక ఎంపికైంది. పాఠశాల, మండలం, నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీల్లో వంశీక ప్రతిభ కనబరిచింది. మన నియోజకవర్గం లింగపాలెం మండలం వేములపల్లి నుండి అసెంబ్లీలో మాక్ ఎమ్మెల్యేగా వెళ్లడం ఎంతో అభినందనీయం అని ప్రశంశించారు మాక్ ఎమ్మెల్యేగా తన ప్రతిభను ఘనపరచాలని మరియు నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తీస్కుని రావాలని దీవించారు, ఈ కార్యక్రమం లొ విద్యాశాఖ అధికారులు, వేములపల్లి సర్పంచ్ నత్తా దివ్య దీప్తి, నాయకులు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు దిశా చట్టంపై అవగాహన సదస్సు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడిలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం చింతలపూడి శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు దిశా చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ చీదరాల. దుర్గా పార్వతి మధు బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు దిశా చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చట్టానికి సంబంధించిన అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో చింతలపూడి గ్రంథాలయం చైర్మన్ తనగాల.అనిల్ కుమార్, గ్రంథాలయ అధికారి ఎన్.వర్మ,కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంథ సేవా సంస్థ అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెంమండలం గురువాయిగూడెం లో మానవత కమ్యూనిటీ హాల్ లో వనసమారాధన కార్యక్రమం అత్యంత ఉత్సాహవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కరాటం రెడ్డి బాబు,రావూరి కృష్ణ,ఉండవల్లి శ్రీనివాస్,అబ్బిన దత్తాత్రేయ,గూడూరి వెంకట శివరాం ప్రసాద్,ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అలాగే మానవత యాక్టీవ్ టీమ్ అంతా దంపతులతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతా రాష్ట్ర కళాకారుల సంఘం అధ్యక్షులు యల్ ర్,కృష్ణ బాబు, ఆధ్వర్యంలో మనవత గౌరవ పెద్దల ఆటపాటలతో సందడిగా జరిగింది. ఈ సందర్భంగా మానవత కమ్యూనిటీ హాల్ కి పూర్వం 50000 రూపాయలు, ప్రస్తుతం లక్ష రూపాయలు ఇచ్చిన దాత వీరాస్వామి,దంపతులకు సన్మానం చేయడం జరిగింది.అలాగే గూడూరి వెంకట శివరాం,ఉండవల్లి శ్రీనివాస్,కూడా సన్మానం చేయడం జరిగింది. అలాగే గోకుల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్గా నియమితులు అయిన సందర్బంగా, మానవత మండల అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మానవత మూర్తులు, మానవతా సెంట్రల్ కమిటీ కన్వీనర్, శ్రీమతి త్రిపుర రమేష్, మానవత సభ్యులు కుటుంబ సమేతంగా మరియు జంగారెడ్డిగూడెం మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. ఇట్లు: మానవత సెంట్రల్ కమిటీ కన్వీనర్ శ్రీమతి త్రిపుర రమేష్

## అన్నం పరబ్రహ్మ స్వరూపం దాతల సహకారం మరువలేనిది

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



గిద్దలూరు పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నరవ రోడ్డు కాశిరెడ్డి కుంట నందు బుధవారం రోజు దాతల సహకారంతో భోజనం ఏర్పాటు చేశారు స్వర్గీయ కడప సుబ్బారెడ్డి ఏ ఎస్ డబ్ల్యూ వారి ధర్మపత్ని కడప రమాదేవి విశ్రాంత ప్రదానోపాధ్యాలు వారి పూర్వికులు జ్ఞాపకార్థం గుర్తుగా కార్తీక మాసంలో భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం మంచిదని తెలిపారు బుధవారం కాశిరెడ్డి నాయన భక్తులకు భోజనం ఏర్పాటు చేసినందుకు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన కమిటీ సభ్యులు రమాదేవి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తాదులకు రుచికరమైనటువంటి పులగంతోపాటు ఆయుర్వేద పచ్చడి పెరుగు పరమాన్నం ఏర్పాటు చేస్తున్నారు ప్రతి బుధవారం దాతలు ముందుకు వచ్చి భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు విశ్రాంత జిల్లా సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి విశ్రాంతి సూపర్నెంట్ పాలుగొండ్ల కాశిరెడ్డి వేమన తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి వెంకటేశ్వర్లు కాశినాయన ప్రియ శిష్యులు బాల నర్సమ్మ టీ కొట్టు నారాయణమ్మ చిల్లర దుకాణం యజమాని లక్ష్మీదేవమ్మ కాశి నాయన భక్తులు పాల్గొన్నారు

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం

బిట్రగుంట(శుభోదయం న్యూస్):



బోగోలుటౌన్ ఫీడర్ నందు11కె.వి లైన్ ఏబీ స్విచ్ లు ఏర్పాటు చేస్తున్నందున గురువారం బోగోలు టౌన్ పరిధిలో అరవ పాలెం, విశ్వ నాథరావుపేట, ఇబ్రహీంపేట, బేతనీ పేట, రామస్వామిపాలెం విద్యుత్ వినియోగదారుల సరఫరాకు అంత రాయం కలుగుతుందని బోగోలు మండలం విద్యుత్ శాఖ ఎ.ఇ జడరా య బుధవారం ఒక ప్రకటనలో తెలిపాడు.ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకుఈ అంతరాయం కొనసాగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రెండో విడత రూ 7000 విడుదల





కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

కర్నూలు మండలం కొంతలపాడుగ్రామంలోతెలుగుదేశం పార్టీ జాతీయ అయక్షులు నారాచంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కేడీసీసీ బ్యాంక్ ఛైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి సూచనల మేరకు కోడుమూరు నియోజకవర్గం కర్నూలు రూరల్ మండలం ఆర్. కొంతలపాడు గ్రామంలో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ 2025– 26 రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిగిందిఅనిఅన్నారు.రైతులకు రెండో విడతగా రూ. 7 వేల సహాయాన్ని జమ చేయటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల కు ఏటా 20000 రూపాయలు అందజేయడం జరుగుతుందని అందులో ఈ ఏడాది కింద రెండో విడతగా కేంద్ర వాటా 2000 రూపాయలు పీఎం కిసాన్ పథకం ద్వారా మరియు రాష్ట్ర వాటా కింద 5000 రూపాయలు మొత్తం మీద 70000 రూపాయలు ఈరోజు రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ఈరోజు రాష్ట్రం మొత్తం మీద 46.85 ,837 మంది రైతులకు రెండవ విడతలో భాగంగా 3135 కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటూ, రైతు కుటుంబాలకు నేరుగా లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు అర్హత బదిలీ (డెత్మ్యుటేషన్) చేసి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులు ఎన్ పి సి ఐవినియోగంలో లేని ఖాతాలను తిరిగి వినియోగంలోకి తెచ్చుకుంటే వెంటనే నిధులు జమ అయితాయని తెలియజేశారు. దాదాపు 6310కోట్లు 2విడతలుగా అందించడంజరిగిందన్నారు. రైతులకు పంటల ఉత్పత్తి ఖర్చులను సవరించి, రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఉపయోగపడనుందన్నారు .రైతుల కష్టానికి గౌరవంగా, ప్రభుత్వ సంకల్పానికి ప్రతీకగా ఈ పథకం అమలు అవుతోందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు రైతు సంఘం నాయకులు వివిధ సంఘాల డైరెక్టర్లు కర్నూలు మండల తహసిల్దార్ ఎంపీడీవోలు అగ్రికల్చరల్ అధికార యంత్రాంగం నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జడ్పీటీసీ, పోల్నటీ బాబ్జి**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్)



జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో,రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అని టిడిపి రాష్ట్ర అధికార డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు,జెడ్పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి అన్నారు.ఈరోజు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా రెండో విడత నగదు జమ కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారిద్దరూ ముందుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఉపన్యాసాలు వీక్షించారు. అనంతరం రైతులతో ప్రత్యేకంగా ముచ్చటించారు.అనంతరం రైతులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా దాసరి శేషు పొల్నాటి బాబ్జి, మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని రైతుల కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తుంది అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతు ఖాతాలో నగదు జమ చేస్తున్నారని, మొదటి విడత కేంద్రం ఇచ్చిన 2000 రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం 5000 కలిపి ఆగస్టు 2వ తేదీన మొత్తం 46, 85, 838 రైతులకు లబ్ధి చేకూరిందని అలాగే రెండో విడత కూడా నేడు రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు అని అన్నారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్రంలో ఉన్న దాదాపు 47 లక్షల మందికి 6, 309.44 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసారని అన్నారు.అలాగే దేశంలోని మరే రాష్ట్రంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన నాలుగు గంటలల్లోనే రైతులకు నగదు చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక, కూటమి నాయకులు రాగాని శ్రీను, తడికల దావీదు, రాగాని రామకృష్ణ, తాళ్లూరి వెంకటేశ్వరరావు, తన్నీరు రామకృష్ణ, కేదాసు శ్రీను, తన్నీరు వెంకటేశ్వరరావు, వీరమల్ల పోసుబాబు, చెల్లారావు, వ్యవసాయ సహాయకుడు మాధవ్ రైతులు పాల్గొన్నారు.

## గురు పట్టాభిషేకం మహోత్సవము రెండో పాస్టర్ గా బాబు ఓయస్ బి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):




బ్రహ్మంగారిమఠం మండలంలోని తోట్లపల్లి గ్రామానికి చెందిన కొడవడికంటి రాజన్న రాజమ్మల, డి కన్ కొడవడికంటి బాబు ఓఎస్.బి విజయవాడ పీఠాధిపతులు మహా ఘన శ్రీ శ్రీ శ్రీ తెలగ తోటి జోసఫ్ రాజారావు ఎస్ ఎం ఎం దివ్య ఆశీస్సులతో ప్రభువు సేవకునిగా గురు పటాభిషేక స్వీకరించి తదనంతరం స్వగ్రామం రాజమ్మ కృతజ్ఞత దివ్య బల్లి పూజ సమర్పించారు దివ్య ప్రధాన దివ్య కృతజ్ఞత దివ్య బలిపూజకు మహా, ఘన,కడప పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సగినాల పాల్ ప్రకాష్ వారి ఆశీస్సులతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విచారణ గురువులు మధ్య గురు పట్టాభిషేకం మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన రెవ,పా, జేమ్స్ మైలక్కల్,ఓ,యస్,బి కన్వె న్షువల్ ప్రయల్ హాజరయ్యారు దివ్య పూజ మహోత్సవానికి వైభవంగా కార్యక్రమం చేపట్టారు ఏదో ప్రాంతాలంటే వచ్చిన వివిధ ప్రాంతాల నుండి విచారణ గురువులు విచారణ గురువులు దివ్య పూజ మహోత్సవానికి బ్రహ్మంగారిమఠం విచారణ గురువులు, రెవ,పా ఆధ్వర్యంలో వైభవంగా దివ్య బలి పూజ మహోత్సవాన్ని చేపట్టారు నూతన గురువులుగా పట్టాభిషేకం చేపట్టిన కొడవడికంటి బాబుకు బంధుమిత్రులు పూలమాలతో సాలవులతో సత్కరించారు అదేవిధంగా స్థానిక సర్పంచ్, రాయపు రెడ్డి లక్ష్మీదేవి ప్రత్యేకంగా సాలవ పూలమాలలతో సత్కరించారు వివిధ బంధుమిత్రులు ప్రేమతో నూతన గురువులను పూలమాలలు సాలాలతో సత్కరించారు,, ప్రాంతాల ప్రాంతాల నుండి వచ్చిన బంధుమిత్రులు రక్త బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

త్రిపురాంతకం మండల, రిపోర్టర్ గుత్తా మూర్తేయ్య(శుభోదయం న్యూస్):





త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి మరియు దుపాడు కేశినేనిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వ రరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే కేశినేని పల్లి గ్రామంలో కంది పంటలను పరిశీలించటం జరిగింది.అదే విధంగా ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉదృతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి వెల్లంపల్లి గ్రామంలో వరి పంట ను పరిశీలించటం జరిగింది. వరి పంటలో కాండం కుళ్ళు తెగ్గులు, అగ్గి తెగులను గమనించటం జరిగింది. కాండం కుళ్ళు తెగుళ్ల నివారణకు హెక్సకోనజోలే 2.5 మి. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు. పంటలో అగ్గి తెగులు ఎక్కువ గా ఉన్నట్లయితే ట్రైసైక్లోజోల్ 75% ఎప్ ను ఎకరానికి 125 గ్రాములు పిచికారీ చేసుకోవాలి అని సూచించటం జరిగింది. అదే విధముగా రబీ సాగు చేసే రైతులకు మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు 30% సబ్సిడీ అని తెలిపారు. ధర కిలో 98 రూపాయలు అని తెలపటం జరిగింది. కావలసిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్ర సిబ్బంది ని సంప్రదించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్ జాషువ మంత్రు నాయక్ మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి మరియు కూటమి ప్రభుత్వ నాయకులు ప్రారంభించారు.. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లో 34148 మంది రైతు కుటుంబాలకు పెట్టుబడి సహాయంగా 23 వేల కోట్ల 25 లక్షల రూపాయలను రైతులకు అకౌంట్లో వేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి జనసేన పార్టీఇంచార్జ్ జనసేన మురళి మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజా బొమ్మన సుబ్బరాయుడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి





బద్వేల్ బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య నీటి సంఘం చైర్మన్ కొర్రపాటి సురేంద్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిన్ని సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య డైరెక్టర్ వెంకటసుబ్బయ్య మొదలైన వారు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

గీతాంజలి డిగ్రీ కాలేజ్ అధినేత ఎస్వీ రమణ జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీ రమణ అన్నారు. బుధవారం రాజంపేట లోని గీతాంజలి డిగ్రీ కళాశాలలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాప్ 33 వ వ్యవస్థాపక దినోత్సవం రాష్ట్ర సీనియర్ నాయకులు గుండ్రాతి విజయ్ కుమార్ సభాధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సమాజానికి మార్గదర్శకులుగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా అందరి సమస్యలు పరిష్కరించే జర్నలిస్టులు వారి యొక్క సమస్యలను ప్రభుత్వాలు గుర్తించి వారికి అందరిలాగా తగిన న్యాయం చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. వారికి ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గతంలో నేను కూడా ఒక ప్రముఖ తెలుగు దినపత్రికలో పాత్రికేయునిగా



పనిచేసిన అనుభవం ఉన్నందువలన వారి యొక్క సమస్యలు నాకు బాగా తెలుసు అని ఆయన తెలిపారు. అలాగే పత్రికల్లో ప్రచురితమయ్యే వార్తలు వలన ప్రజలు తెలుసుకొని వాటినే ప్రామాణికంగా తీసుకొని నమ్మే పరిస్థితి ఉన్నదని కావున వీరికి ప్రభుత్వం అన్ని విషయాలలో గుర్తించి వీరినీ ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. అనంతరం జాప్ సీనియర్ నాయకుడు గుండ్రాతి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలను తీర్చడంలో విఫలమవుతున్నారని వారికి సరైన



గుర్తింపు లేనీ విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా సీనియర్ జర్నలిస్ట్ పీవీ సుబ్బయ్యను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాప్ సీనియర్ నాయకుడు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి, జ్యోతి జార్జ్, ఎల్ వినయ్ కుమార్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు వై.వి రమణ, ప్రసాద్, రాజేంద్ర కుమార్, ఈశ్వరయ్య, వివిధ మండలాల నుంచి విచ్చేసిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలోకి అన్నదాత సుఖీభవ రైతు శ్రేయస్సు లక్ష్యంగానే కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి వ్యవసాయం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఏఎంసీ చైర్మన్ దుర్గా పార్వతి. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడతలో కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు రైతులకు అందిస్తున్నాయి ఒక్క చింతలపూడి నియోజకవర్గంలోనే 36818 వేల మంది రైతులు 24.26 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లోకి జమ కాబోతున్నాయి వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి రూ.13500 ఇస్తే, మన అందరి కూటమి ప్రభుత్వంలో రూ.20 వేలు ఇస్తున్నాం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు వాయిదాల్లో రూ.13,500 ఇవ్వగా, మన ప్రభుత్వం రెండు విడతల్లోనే రూ.14 వేలు ఇచ్చేశాం మరో రూ.6 వేలు మూడో విడతలో అందించబోతున్నాం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారు ఒక్క చింతలపూడి నియోజకవర్గంలోనే మన ప్రభుత్వ హయాంలో ఎక్కువ కోట్లు గతంలో కంటే ఎక్కువగా రైతులకు ఇవ్వబోతున్నాం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మొదటి స్థానంతో ఆంధ్రప్రదేశ్ రికార్డులు సృష్టిస్తోంది వృద్ధులు, వితంతవులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తూ జాతీయ స్థాయిలో అగ్రగామిగా




నిలుస్తోంది తల్లికి వందనం పథకాన్ని వైసీపీ ప్రభుత్వంలో ఒక్క బిడ్డకే పరిమితం చేస్తే, మన కూటమి ప్రభుత్వంలో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ఇస్తున్నాం ఆడపడుచులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందుతున్నారు రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలు, రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది ప్రజలకు ఇంత మంచి జరుగుతుంటే సాక్షిలో అన్నీ వక్రీకరించే కథనాలే...వైసీపీ నేతల నోటి వెంట పచ్చి అబద్ధాలే కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఏఎంసీ మాజీ చైర్మన్ ముత్తారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్,ఏపీజీబీసీ డైరెక్టర్ పల్లి శ్రీను,నాలుగు మండలాల కూటమి నాయకులు ఏఎంసి డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లె సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):

యర్రగొండపాలెం మండలంలోని మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి మరణించగా పార్థివదేహానికి సయర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వెంకటేశ్వరరెడ్డి లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షులు ఏకుల ముసాలారెడ్డి మాజీ సర్పంచు ఒంగోలు మూర్తిరెడ్డి మాజీ యంపిపిలు బాలగురువయ్య



విజయబాస్కర్ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు



పాల్గొన్నారు.

## బస్టాండు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం నాలుగు రోడ్లు కూడలియందు బస్టాండ్ సదుపాయం లేక మైదుకూరు బద్వేలు తదితర డిపోల నుండి వచ్చిన బస్సులు మలుపు తిప్పుకునేందుకు చాలా అసౌకర్యంతో కలిగి ఉండడం వల్ల దానికి తోడుగా గతంలో షాపుల ఎంకరోచ్మెంట్ లో భాగంగా బద్వేలు మరియు మల్లెపల్లె రోడ్డు ల నందు రోడ్లు వెడల్పు చేసి కూడా ఫలితం లేకపోయింది యధా రాజా తథా ప్రజా అన్నట్లు ఉంది ఎక్కడ గొంగళి అక్కడే ఎక్కడ అభివృద్ధి అక్కడే ఆగిపోయింది. ఇటీవల ఈ అసౌకర్యం వలన ఒక బైక్ యాక్సిడెంట్ జరగడం కూడా జరిగింది రాష్ట్ర నలుమూలల వస్తున్నటువంటి భక్తులకు మరియు స్థానికులకు చాలా అసౌకర్యంగా ఉంది ఈ సమస్యను ఎమ్మెల్యే త్వరితగతిన పరిష్కరించి భక్తులకు మరియు స్థానికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని భక్తులు మరియు స్థానికులు కోరుకుంటున్నారు

## అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమం

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్' పథకంలో భాగంగా అన్నదాతకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం చేస్తామన్న సూపర్ సిక్స్ హామీని నిలబెట్టుకుంటూ... మొదటి విడత కింద ఒక్కో రైతుకు రూ.7000 చొప్పున 2025 ఆగస్టు 2వ తేదీన రైతు ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం... నేడు రెండో విడత నిధులను విడుదల చేసే కార్యక్రమం లో భాగంగా మైదుకూరు మండలం వనిపెంట నందలి కృషి విజ్ఞాన కేంద్రం నందు మైదుకూరు అసెంబ్లీ నియోజవర్గంలో 34,081 మంది రైతులకు రూ. 23.19 కోట్ల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి సహకార బ్యాంకు చైర్మన్ సాంబశివారెడ్డి మార్కెట్ యాడ్ చైర్మన్లు డైరెక్టర్లు మొదలైన వారు పాల్గొన్నారు

## కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎమ్ఆర్ అవగాహన కార్యక్రమాలు

కనేకల్ మండల, విలేఖరి మాల్యం కిరణ్ కుమార్(శుభోదయం న్యూస్):




ప్రపంచ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలు భాగంగా బుధవారం సామాజిక కేంద్రం నందు వైద్యులు మహేంద్ర, నిరీష ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి తీసుకోవాల్సిన అవగాహన కల్పించారు. ఏఎమ్ఆర్ వల్ల సాధారణ ఇన్ఫెక్షన్లే భవిష్యత్తులో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. యాంటీబయోటిక్స్‌ను అతి వినియోగం చేయడం, కోర్సు పూర్తి చేయకపోవడం, స్వీయచికిత్స చేయడం వల్ల సూక్ష్మక్రిములు మందులకు ప్రతిఘటన పెంచుకుంటున్నాయని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రజలకు ఏఎమ్ఆర్ ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, యాంటీబయోటిక్స్‌ను వైద్యుల సూచనలతో మాత్రమే వాడాలని వైద్య సిబ్బంది సూచించారు.అనారోగ్య పరిస్థితుల్లో తగిన పరీక్షలు చేయించుకొని, అవసరమైనపుడే మందులు వాడితే ఏఎమ్ఆర్ ను అరికట్టవచ్చని కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి మంచి స్పందన ఇచ్చారు.

## బోగోలులో జాతీయ సమైక్యత దినోత్సవం

బిట్రగుంట(శుభోదయం న్యూస్):






బోగోలు మండలం విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం భారతదేశ తొలిమహిళాప్రధాని, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా జిల్లాయువజన సర్వీసుల శాఖ, అక్షయ మహిళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయసమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 19న ఇందిరాగాంధీజయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దేశవ్యాప్తంగా ఐక్యత, సామాజిక సామరస్యం, భావసమగ్రతను బలోపేతం చేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. పై కార్యక్రమంలో జిల్లాయువజన సర్వీసులశాఖ అధికారి ఆకుల మహేంద్రరెడ్డి, సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ఏపీ.ఎం.ఎస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఎన్జీవో ప్రతినిధి బాల శైలజ తదితరులు పాల్గొన్నారు.



# మరో మోసం.. మొన్న అదితీ ఇప్పుడు శ్రియ

టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత ఏది నిజమో ఏది అబద్ధమో అర్థం కావట్లేదు. ఎందుకంటే మన పేరుని, ఫోన్ నంబర్లని ఎంతలా మోసాలకు ఉపయోగిస్తున్నారో చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు టాలీవుడ్ హీరోయిన్లు కూడా ఇలాంటి ఓ స్కామ్ బారిన పడుతున్నారు. రెండు రోజుల క్రితమే హీరోయిన్ అదితీ రావు హైదరీ తన పేరుతో వాట్సాప్‌లో మోసం జరుగుతుందని బయటపెట్టగా.. ఇప్పుడు ఇదే తరహాలో తన పేరుతోనూ జరుగుతోందని శ్రియ పోస్ట్ పెట్టింది. ఇప్పుడు ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయం శ్రియ ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో ఓ తన ఫొటోతో ఉన్న ఫోన్ నంబర్ స్క్రీన్ షాట్ తీసి పెట్టింది. ఇది తన నంబర్ కాదని, తన పేరుతో సెలబ్రిటీలకు మెసేజ్ చేసి వాళ్ల టైమ్ వేస్ట్ చేయొద్దని పేర్కొంది. తాను అభిమానించే వ్యక్తులకు.. కలిసి సినిమాలు చేయాలని ఉందని చెబుతూ సదరు వ్యక్తి ఫేక్ వాట్సాప్ ఖాతా నుంచి మెసేజులు పెడుతున్నాడని, ఇది తన దృష్టికి వచ్చిందని చెప్పుకొచ్చింది. దీనిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. శ్రియ కెరీర్ విషయానికొస్తే అప్పట్లో తెలుగు, తమిళ, హిందీలో హీరోయిన్‌గా చేసింది. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్, ఐటమ్ సాంగ్స్ చేస్తోంది. ఈ ఏడాది 'మిరాయ్'లో తల్లిగా ఆకట్టుకుంది. ప్రస్తుతం 'నాన్ వయలెన్స్' అనే తమిళ మూవీ చేస్తోంది.

# నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం: నాగచైతన్య



"ఒక నటుడిగా, ప్రేక్షకుడిగా నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం. కోవిడ్ తర్వాత అందరూ యాక్షన్ , సినిమాటిక్ యూనివర్స్, కొత్త వరల్డ్ నేపథ్యంలో వచ్చే సినిమాలకే ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని చెప్పారు. కానీ ప్రేమకథలు థియేటర్స్‌లోకి వస్తే, విజయాలు సాధిస్తాయని ఇటీవల మరోసారి ప్రూవ్ అయ్యింది. లవ్‌స్టోరీస్ టైమ్‌లెస్" అని చెప్పారు నాగచైతన్య. ప్రియదర్శి, ఆనంది జంటగా, సుమ కనకాల కీలక పాత్రలో నటించిన చిత్రం 'ప్రేమంటే..'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా సమర్పణలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా హాజరై, బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. తొలి టికెట్‌ను రూ.లక్షా పదహారువేల నూటపదహార్లకు కడివేలు సాయి కొనుగోలు చేశారు. నాగచైతన్య మాట్లాడుతూ%-% "ఇండస్ట్రీలో ఉన్న విలక్షణ నటుల్లో ప్రియదర్శి ఒకరు. స్మాల్, బిగ్ బడ్జెట్ చిత్రాలు.. హారర్, కామెడీ, యాక్షన్ , లీడ్ యాక్టర్, హీరో... ఇలా తను ఒక మంచి కెరీర్‌ను బిల్డ్ చేసుకున్నాడు. నవనీత్ ఓ ఫ్రెష్ లవ్‌స్టోరీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నందుకు హ్యాపీగా ఉంది. సుమగారు యాక్ట్ చేయడం ఓ సర్‌ప్రైజ్. ఈ టీమ్ అందరికీ శుభాకాంక్షలు" అని చెప్పారు. "ప్రియదర్శి మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడు. నవనీత్ టెన్షన్ లేకుండా కనిపిస్తున్నాడు. సినిమా బాగా వచ్చిందనుకుంటున్నాను. చిన్న సినిమాలు బాగా ఆడుతున్న టైమ్ ఇది. ఈ యంగ్ టీమ్ చేసిన ఈ చిత్రం సక్సెస్ సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు శేఖర్ కమ్ముల. "ఏషియన్స్ ప్రొడక్షన్స్ హౌస్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలో నేను సినిమా చేసే అవకాశాన్ని ఫ్యాన్స్ ప్రేమ వల్లే పొందగలిగాను" అన్నారు ప్రియదర్శి. "పెళ్లయిన తర్వాత ఎంత కొట్లాడుకున్నా, ఎంత అరుచుకున్నా, ఒక చాయ్ తాగుతూ మాట్లాడుకుని ఎలా సాల్వ్ చేసుకోవచ్చు' అన్నదే ఈ సినిమా కథ" అని తెలి?రు నవనీత్. తెలుగు పరిశ్రమలోనివారిపై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నవారిని హైపర్ ఆది విమర్శించారు. నిర్మాతలు సురేష్‌బాబు, జాన్వీ నారంగ్ మాట్లాడారు.

## ఏడాదిన్నర తర్వాత.. థియేటర్లలోకి అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్'




ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను పలుకరించింది అనుపమ పరమేశ్వరన్. 2025లో డ్రాగన్, పరదా, కిష్కింధపురి, జేఎస్‌కే.. జానకి వీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ది పెట్ డిటెక్టివ్, బైసన్ సినిమాలతో మంచి హిట్స్ అందుకుంది. అనుపమ పరమేశ్వరన్ నటించిన తమిళ చిత్రం లాక్‌డౌన్ ఏఆర్ జీవా డైరెక్ట్ చేసిన ఈ మూవీ 2024 జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. పలు కారణాలతో వాయిదా పడ్డది. ఫైనల్‌గా ఈ చిత్రం విడుదలకు రెడీ అయింది. మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త లుక్ షేర్ చేశారు. అనుపమ పరమేశ్వరన్ చీకటి గదిలో దిగాలుగా పడుకున్న స్టిల్‌తోపాటు ఏదో తెలియని బాధలో, ఆలోచనలో ఉన్నట్టుగా ఉన్న లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి కేఏ శక్తివేళ్ సినిమాటోగ్రఫర్. చార్లీ, నిరోషా, ప్రియా వెంకట్, లివింగ్ స్టన్, ఇందుమతి, రాజ్‌కుమార్, షామ్జి, లొల్లు సభా మారన్, వినాయక్ రాజ్, విధు, అభిరామి, రేవతి, సంజీవీ, ప్రియా గణేశ్, ఆశ ఇతర కీలక పాత్రల్లో నటించారు. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



## రానా సతీమణి మిహికా కళాత్మక ఈవెంట్.. హైదరాబాద్‌లోనే తొలిసారిగా!

హైదరాబాద్ సరికొత్త ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. ఆర్ట్ కనెక్ట్ ఆధ్వర్యంలో సరికొత్త కాంటెపరరీ నౌ అనే కళాత్మక కార్యక్రమం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 34 మంది సీనియర్ కళాకారుల కళలను ప్రదర్శించనున్నారు. హైదరాబాద్‌లో తొలిసారి ఈ ఈవెంట్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ ప్రదర్శన నవంబర్ 21 నుంచి 25 వరకు ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియో సమీపంలో ఉన్న స్పిరిట్ కనెక్ట్‌లో జరగనుంది. ఈ ఈవెంట్‌లో చెన్నైకి చెందిన అశ్వితాస్‌తో కలిసి ఓజాస్ ఆర్ట్, అసైన్, ఆర్చర్ ఆర్ట్ గ్యాలరీ, ఆర్ట్ అలైవ్ గ్యాలరీతో కలిసి ఆర్ట్ షోను ఆర్ట్ కనెక్ట్ హైదరాబాద్ ప్రదర్శించనుంది. ఇది కేవలం ఒక కళా ప్రదర్శన మాత్రమే కాదు.. కళలను ప్రతిబింబించడానికి, ప్రారంభించడానికి ఇదొక ఆహ్వానమని ఆర్ట్ కనెక్ట్ వ్యవస్థాపకురాలు, రానా సతీమణి మిహీకా దగ్గుబాటి తెలిపారు. ఈ సందర్భంగా అశ్విత డైరెక్టర్ అశ్విన్ ఈ రాజగోపాలన్ మాట్లాడుతూ.. 'ఆర్ట్ కనెక్ట్‌తో మా సహకారం ఆలోచనాత్మక, సాంస్కృతిక సంభాషణకు భాగస్వామ్యంలాంటిది. జ్ఞాపకశక్తి, గుర్తింపు, రూపంతో మాట్లాడే రచనలను ఎదుర్కొనే అరుదైన అవకాశాన్ని కాంటెంపరరీ నౌ అందిస్తుందని' అన్నారు.



## వా వాతియార్ తెలుగు టైటిల్ ఇదే.. హైప్ పెంచుతోన్న కార్తీ నయా లుక్

తమిళంతోపాటు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో ఒకడు కార్తీ ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వా వాతియార్ నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నాడు. ఉప్పెన ఫేం కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో తమిళంతోపాటు తెలుగులో కూడా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక కార్తీ సినిమాలకు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంటుందని తెలిసిందే. తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ తెలుగు టైటిల్‌ను ఫిక్స్ చేసింది. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్‌తో రిలీజ్ కానుంది. కార్తీ ఖాకీ చొక్కాలో స్టైలిష్ రెడ్ గాగుల్స్ పెట్టుకుని డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్న పోస్టర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అన్నగారు వస్తారు చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. కార్తీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది సూపర్ హిట్‌గా నిలిచిన ఆవారా చిత్రం నవంబర్ 22న తెలుగులో రీరిలీజ్ కాబోతుందని తెలిసిందే.